క్లుప్తంగా

ధర్నాను జయప్రదం చేయండి



నందిపేట/ఆర్మూర్‌టౌన్: కార్మిక హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లో ఈనెల 29న జరిగే మహా ధర్నా (ఇందిరా పార్క్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దాసు, జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నందిపేట్‌లో శనివారం కార్యక్రమ వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అలాగే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో శనివారం తెలంగాణ ప్రగతిశీలా బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వానాకాలం రైతుబంధు పూర్తి

బోధన్ రూరల్: బోధన్ నియోజకవర్గంలో రైతు బంధు పథకం పూర్తిస్థాయిలో అమలవుతుందని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే షకీల్ ఆదేశం మేరకు రైతుబంధు పథకం లబ్ధిదారుల వివరాలు తెలిపారు. ఈ ఏడాది వర్షాకాలంలో 55,725 రైతులకు రూ. 54,11,33,419ను అందజేశామన్నారు.

బోగస్ ఓటర్లను నివారించాలి



బోధన్: ఓటరు జాబితాలో బోగస్ ఓటర్లు నమోదు కాకుండా నివారించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలో శనివారం వారు తహసీల్దార్ విఠల్‌కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. మాజీ ఎంపీపీ గంగాశంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మహ్మద్ గౌసోద్దీన్, పాషామోహినొద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, గంగాధర్‌గౌడ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కొనసాగిన గ్రామ సభలు



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల, వెంచిర్యాల్, నాగంపేట్, కొత్తపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం'సామాజిక తనిఖీ'లో భాగంగా శనివారం గ్రామ సభలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో గత నాలుగు రోజులుగా వీఎస్‌ఏలు చేసిన తనిఖీ వివరాలను చదివి వినిపించారు. 28న మండల కేంద్రంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని అధికారులు తెలిపారు. వైస్ ఎంపీపీ ఆకుల చిన్నరాజన్న, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఠాణాలో ఓపెన్ హౌజ్



బాల్కొండ: బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్సై రాజేశ్వర్‌రెడ్డి.. పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విధులను గురించి, వివిధ పరికరాల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



బాల్కొండ: కళాశాలల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామమని షీ టీం కానిస్టేబుల్ విఘ్నేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన విద్యార్థులకు షీటీంపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే షీటీం నంబరు 8712659795కు లేదా 100కు డయల్ చేయాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ చిన్నయ్య, సిబ్బంది సుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

28న స్పాట్ అడ్మిషన్లు

బోధన్: పట్టణ శివారులోని ఎస్సీ బాలుర గురుకులం కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు చేపట్టామని ప్రిన్సిపల్ పూర్ణచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ లో ఎస్సీ 5, ఎస్టీ, బీసీ, ఓసీ కెటగిరిలో ఒకటి చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. అలాగే బైపీసీలో ఎస్సీ 7, ఎస్టీ 2 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలన్నారు. వివరాలకు 7995010658ను సంప్రదించాలని సూచించారు.

మొక్కలను సంరక్షించాలి

పెర్కిట్/మాక్లూర్/నవీపేట/బోధన్‌టౌన్/వర్ని/నందిపేట్/ఎడపల్లి/బాల్కొండ: మొక్కలను ప్రతిఒక్కరూ సంరక్షించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మొక్కలను నాటారు. నందిపేట్‌లో, మాక్లూర్‌లో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మొక్కలు నాటారు. అన్ని మండలాలు గ్రామాల్లో స్థానిక అధికారులు, సర్పంచులు, పరిషత్ సభ్యులు మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు.



మంథనిలో మొక్కలు నాటుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నందిపేటలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ విఠల్ రావు



చందూర్‌లో..



శక్కర్‌నగర్ కాలనీలో..



ముప్కాల్‌మండల కేంద్రంలో..



ఎడపల్లి మండలంలో..



మాక్లూర్ మండలంలోని అర్బన్ పార్కులో..

నేడు ఆర్మూర్‌లో జెండా జాతర

ఆర్మూర్: పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంలో గల జెండా మందిరంలో ఆదివారం ఏకాదశిని పురస్కరించుకొని జెండా జాతరను నిర్వహించనున్నారు. 200 సంవత్సరాలకు పైగా పురాతన చరిత్ర గల జెండా జాతరకు ఆర్మూర్ పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. గతంలో ఆర్మూర్ మండలం అంకాపూర్ కేంద్రంగా పాలన సాగించిన దొరలు జెండా పండుగను ప్రారంభించినట్లు ప్రతీతి. అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని ప్రస్తుతం ఆర్మూర్ సర్వసమాజ్ సభ్యులు తమ బాధ్యతగా భావించి భక్తి శ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన అనంతరం జెండాను ఊరేగింపుగా అంకాపూర్ గ్రామస్తులకు అప్పగిస్తారు. అక్కడి నుంచి అంకాపూర్ గ్రామస్తులు జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయానికి తీసుకెళ్లి ప్రతిష్ఠించి జాతర జరుపుకుంటారు. ఈ జెండాను ఇదే విధంగా గ్రామ గ్రామానికి ఊరేగిస్తూ చివరకు తిరుమల తిరుపతిలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుస్తారు. జెండా జాతరలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే తాము మొక్కిన మొక్కులు తీరతాయని భక్తుల నమ్మకం.

సంక్షిప్తం

పాఠశాలల్లో మాక్ ఎలక్షన్స్



పెర్కిట్(ఆర్మూర్)/వేల్పూర్: వేల్పూర్ మండలం పడగల్ ఉన్నత పాఠశాలలో, పెర్కిట్‌లోని కాంతి హైస్కూల్‌లో శనివారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఎన్నికల్లో పోటీ చేయడం, నామినేషన్లు స్వీకరించడం, పరిశీలించడం, ఓట్లు వేయడం వంటి విషయాలపై అధ్యాపకులు అవగాహన కల్పించి, ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి మాక్ ఎలక్షన్స్ దోహదపడుతాయన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పెర్కిట్ మహిళ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. క్లబ్ జిల్లా అధ్యక్షుడు చాకు లింగం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఆరోగ్య పథకాలపై అవగాహన

బోధన్: పట్టణ శివారులోని ఎస్సీ బాలుర గురుకులంలో శనివారం ఆరోగ్య శ్రీ, ఆయూష్మాన్ భారత్ పథకాలపై ఆరోగ్య శ్రీ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిబ్బంది సురేష్, శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

పప్పులో పురుగులపై ఫిర్యాదు

నవీపేట: మండల కేంద్రంలోని ధర్యాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పురుగులతో కూడిన పప్పుచారును చిన్నారులకు వడ్డించారని పలువురు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై నిర్వాహకులకు ప్రశ్నించిన ఎంపీడీవో విచారణ చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బాల్కొండ: మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు శనివారం కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ లావణ్య పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ బూస సునీత, తహసీల్దార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ సుధాకర్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

బోరుబావి తవ్వకం

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో శనివారం జెడ్పీటీసీ నిధుల ద్వారా బోరు బావిని తవ్వించారు. జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, ఎంపీపీ సామ పద్మ, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, సర్పంచ్ రాజేశ్వర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేల్పూర్: మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూలులో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు చంద్రయాన్ 3, జాతీయ ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బధిర పాఠశాలలో శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పండ్లు అందజేశారు. క్లబ్ ప్రతినిధులు గోపికృష్ణ, తులసి పట్వారీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్ రూరల్ (బోధన్): మండలంలోని కల్దుర్కి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం సొసైటీ ఫర్ ఆల్ ఇన్ నీడ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. సర్పంచ్ నారాయణరావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వీయ నియంత్రణ అలవర్చుకోవాలి

భీమ్‌గల్: విద్యార్థులు చెడు విషయాలపై ఆసక్తి చూపకుండా స్వీయనియంత్రణ అలవర్చుకోవాలని జిల్లా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల అన్నారు. మండలంలోని బడా భీమ్‌గల్ జెడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఆయన పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయిస్తూ, ఏకాగ్రతను పెంచుకోవాలన్నారు. సర్పంచ్ ఎర్రోల్ల సంజీవ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డా. మధుశేఖర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్‌ను శనవారం ఆర్మూర్‌లో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరి ప్రదీప్ సత్కరించారు. ఎన్‌డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గోరికంటి లింగన్న, సాయన్న, గంగాధర్, కిరణ్ అనుపాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నర్సింహా స్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వెంకయ్య స్వామివారిని పూలతో అందంగా ముస్తాభించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

నేడు ముప్కాల్‌లో మంత్రి పర్యటన..

బాల్కొండ: ముప్కాల్‌లో ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ తెలంగాణ ఇంటి పార్టీ



ఆర్మూర్/నందిపేట్: బీఆర్ఎస్ తెలంగాణ ఇంటి పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలు కిరాయి, పరాయి పార్టీలను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం నందిపేట, శాపూర్ గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు కాంగ్రెస్



వేల్పూర్: మండలంలోని పడగల్, పోచంపల్లి గ్రామాలలో శనివారం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి పల్లెపల్లెకు, గుండెగుండెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసాలను గ్రహించాలన్నారు. నాయకులు గడ్డం నర్సారెడ్డి, నల్లరాజు, తలారి జాన్, స్వరూప, మోహన్, రాజు, ముత్యం, వసంత్‌రావు,రంజిత్, రమణ,రాజు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బోధన్ ఎమ్మెల్యే షకీల్



బోధన్: హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను శనివారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా షకీల్‌ను ప్రకటించడంతో ఆమెను కలిసినట్లు నాయకులు తెలిపారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత



భీమ్‌గల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు, ఇతర పనులకు సంబంధించి, నిధుల ప్రొసిడింగ్స్ కాపీలను మంత్రి ప్రశాంత్ రెడ్డి వేల్పూర్‌లోని తన నివాసంలో శనివారం ఆయా సంఘాల సభ్యులు అందజేశారు. ఆయా గ్రామస్తులు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

వేల్పూర్: మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి వేల్పూర్‌లో కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. శంకర్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, గోవర్దన్ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి





కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా.. ఆర్మూర్ మండలంలో..

కమ్మర్‌పల్లి/ఆర్మూర్‌టౌన్/పెర్కిట్/మాక్లూర్: 18 ఏళ్లు నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పేర్కొన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. కమ్మర్‌పల్లి, నాగాపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. వచ్చే నెల 19 వరకు ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమం కొనసాగుతుండటంతో అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలను సంప్రదించి సవరించుకోవాలని సూచించారు. మాక్లూర్ తహసీల్దార్ షబ్బీర్ సైతం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఆర్మూర్ మండలంలో తహసీల్దార్ శ్రీకాంత్ ప్రత్యేక శిబిరాలను పరిశీలించారు.

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు



కోటగిరిలో ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

రుద్రూర్: ఆశా కార్యకర్తలు తమ హక్కుల కోసం పోరాడితే, పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి తహసీల్ కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కోటగిరిలో హోంమంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు సీఐటీయూ నాయకులను అరెస్టు చేశారు. మంత్రి పర్యటన ముగిసిన అనంతరం వారిని విడిచిపెట్టారు. అనంతరం వారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్ : ప్రభుత్వం ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ అన్నారు. బోధన్‌లో యూనియన్ ఆధ్వర్యంలో సిబ్బంది ధర్నా నిర్వహించి తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాక్లూర్: రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మహారాష్ట్రకు చెందిన ఫణి నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి బాపురావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం ఎమ్మెల్యే ప్రవాజ్ యోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యర్థి బలాబలాలను ఎప్పటికప్పుడు అంచన వేస్తూ ముందుకు దూసుకెళ్లాలన్నారు.

బీఆర్ఎస్ ఆర్మూర్ అభ్యర్థి వెంట సుపారి గ్యాంగులు తప్పా ప్రజాదరణ లేదని నియోజకవర్గ నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, అల్జాపూర్ శ్రీనివాస్, పల్లె గంగారెడ్డి, సురేష్‌నాయక్, సంతోష్, రాజు, శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి

బోధన్: రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని మహారాష్ట్రలోని పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే సూచించారు. పట్టణంలోని మేడపాటి ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని వివరించారు. బోధన్‌లో కాషాయ జెండా ఎగురవేయాలన్నారు. నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, శ్యాంసుందర్, శ్రీనివాస్, సుధాకర్‌చారి, నర్సింహారెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



బోధన్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పేదల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి



భీమ్‌గల్: పేదల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, కృషిచేస్తున్నారని కర్ణాటక రాష్ట్ర నిప్పని నియోజకవర్గ ఎమ్మెల్యే శశికల స్పష్టం చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆమె శనివారం భీమ్‌గల్‌లో పాల్గొన్నారు. కేంద్ర పథకాలు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, దీంతో పేదలు పథకాలు అందక నష్టపోతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్నారు. నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, మహిపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – కోక్ (తెలుగు) – 11.00, 2.35, 6.10, 9.45

స్క్రీన్-2 – గాండీవధారి అర్జున – 10.00, 1.00, 4.00, 7.00, 10.00

స్క్రీన్-3 – జైలర్ (తెలుగు) – 11.35, 3.00, 6.25, 9.50

స్క్రీన్-4 – బెదురులంక-2012(తెలుగు)- 12.35 6.50 10.00
బాయ్స్ హాస్టల్(తెలుగు)-3.45